# జైమిని Jaimini

**Astrological Bi-Linguval monthly e-magazine**

*(Available in 'Telugu' and 'English' languages)*

**January 2018**





# Jaimini

## Astrological Bi-lingual Monthly eMagazine

## Telugu & English

**Founder Editor-** Sampath kumar Medavarapu

**Editor-** Shanmukha Teli

**Volume-1 ; Issue-6** | **7-01-2018** | **సంపుటి- 1సంచిక-7**

श्लो॥ दशा प्रबन्धेन विचिंतयेत् दृढम्
दृढेतरं चाऽष्टकवर्ग गोचरैः
दृढाऽदृढं योगवशेन चिंतयेत्
इति त्रिधा जातक सूक्ष्म संग्रहः ॥

Dṛḍha karma can be Known by present **Daśā**

Adṛḍhakarmā by **Aṣṭakavarga-Gocāra** [Transit ],

Dṛḍhādṛḍhakarmā by **Yoga**.

Thus the micro level technique of the predictions.

**All published articles will become automatically copyrighted to the Jaimini Bi-lingual Monthly eMagazine Telugu & English, unless otherwise stated.**

# Jaimini

## Astrological Bi-lingual

## Monthly eMagazine

## Telugu & English

www.jaimini.org

sampathkumar57@gmail.com

Volume-1 ; Issue-7 Jan 2018

Editors-

Sampath kumar Medavarapu – Shanmukha Teli

Panel of Scholars

1-Dileep .T

2-Guru Rajesh.K

3-YVLN Prasad

4-Chandrasekhar Rao.CH

5-Viswnath .N

6-SatyaRao.P

7-kedar.T

8-Nirmala Devi.K

9-Dr. Sunadari Prakhya

10-Kamala Devi.N

11-Nanaji Patnaik

12-P.V.Ramana

CONTENTS

1-సంపాదకీయం- సంపత్ కుమార్ .M

2- Transit results in "Jaimini Astrology"
- Dilip.T

3- వివాహ యోగము
-P.V.రమణ

Next Issue features....................

## సంపాదకీయం Editorial

జైమిని జాతక విశ్లేషణ చేయునపుడు ముఖ్యముగా కారకాంశ- ఆరూఢలగ్నం- ఉపపదం ఈ మూడూ పరిశీలించి చాలా మంచి ఫలితాలు చెప్పవచ్చు.ఈ సంచిక నుంచి వ్యాస రచయితల ఈమెయిల్ అడ్రస్ ఇవ్వబడుతున్నది, పాఠకుల సందేహాలకూ- జాతక చక్ర పరిశిలనకు వారు ఇష్టపడితే సంప్రదించవచ్చు,

వివిధ చక్ర పరిశీలన వల్ల జ్ఞానము నిశితమై అభివృద్ధి చెందుతుంది.

భాగాధికగ్రహమూ, ఆత్మకారకుడని రెండు విధాల వేయడం ఉత్తమమనీ ,జైమిని పంచమాధ్యాయం వల్ల నాకు రూఢి అయినది. మే నెలనుండి "జైమిని" English-తెలుగు శిక్షణ మూడవ బ్యాచ్ ,వాట్సాప్ గ్రూప్ లో మొదలవుతుంది.

In the analysis of Horoscope , the Jaimini system is a unichque one, if we take the Karakamsa- Arudha and Upapada , very easy to predict events accurately.

Readers are requested to write articles on Jaimini system.

From May-2018 , there will bw whatsapp teaching ,Jaimini system in English – Hind and Tamil. Interested students may contact this email.

Sampathkumar57@gmail.com


స్వస్తి

25-12-2017; Sampath kumar.M

Un-published *5th Chapter* of "Upadesa Sutras"

This 5th Chapter taken from Sri Ravindra Bhgavat, which was came to his hands from Sri Mathura Krishnamurthy Sastry garu and himself got from his Guru Sri Sripada Venkataramana Daivajna.

First time this 5th Chapter being coming in to light with "*Sampathkaree*" English translation



"*Sampathkaree*" English translation by Sampath kumar.M

5th Chapter in Jaimini "Upadesa Sutra"

Will be continued from next Issue………

we regret for break of this serial.

# INDIA's Mahadasa From To

Saturn 1946-07-21 1965-07-21

Mercury 1965-07-21 1982-07-21

Ketu 1982-07-21 1989-07-21

Venus 1989-07-21 2009-07-21

Sun 2009-07-21 2015-07-21

Moon 2015-07-21 2025-07-21

Mars 2025-07-21 2032-07-21

Rahu 2032-07-21 2050-07-21

Jupiter 2050-07-21 2066-07-21

# Quiz-2 [ లోక్ సభ ఎన్నికలు ]

## బహుమతి[1] 1116 ₹

ఈ కింది జాతకాలు పరిశీలించి 2019 భారతదేశ ఎన్నికలలో –ప్రధానమంత్రి యోగం ఏ పార్టీకి ఉన్నది ? – తెలుగులోగానీ ఇంగ్లీషులో గానీ వివరించవచ్చు.కొన్ని వివరములు ఇక్కడ ఇవ్వబడినవి.

Last Date; 27-February-2018

1-నరేంద్ర మోడి DOB = 17-09-1950; TOB=11-11 A.M; POB=Vadanagar [Gujarat]

2- BJP founded on April 6, 1980 . at 11:40 AM in New Delhi.

3-Congress [I] –founded on 2 Jan 1978, 11.50.AM in Delhi

4-Sonia Gandhi- 09-12-1946 ; 9.00 P.M; Lusiana


నియమాలు- ప్రాచీన సంప్రదాయరీత్యా రీత్యా రాశి-నవాంశ-ఆరూఢం , మూడూ పరిశీలించాలి. పరాశర విధానంలోని వింశోత్తరీ లేదా జైమిని విధానం లోని ఏ రాశిదశ అయినా గ్రహించవచ్చు.జైమినితో బాటు నాడీ - K.P పరిశీలించవచ్చు

జైమిని పరిశీలన తప్పనిసరి.ముఖ్యంగా “జైమిని”విధానం పరిశీలించని ,కేవలం పరాశర విధాన విశ్లేషణలు ప్రచురణకు స్వీకరించబడవు.అందరి విశ్లేషణలూ వారి ఛాయా చిత్రములతో ఫిబ్రవరి- సంచికలో వరుసగా ప్రచురించబడును. ఎన్ని పేజీలయినా వ్రాయవచ్చు.

తెలుగులో-గౌతమి –Font; Size-14; Paper size -A-4

In English-Times New Roman font; Size-12; Paper size -A-4

[1] - విజేతలు అధికమైనచో బహుమతి నగదు పంచబడును.లేదా బహుమతి మొత్తం పెంచబడును.
ఈ విషయములో సంపాదకునిదే తుది నిర్ణయము.


శ్రీ రాఘవభట్టు విరచిత
జైమిని సూత్రభాష్యమ్
( జాతకసార సంగ్రహం )
12 ఆయుర్దాయ దశలు - ఉదాహరణలతో
బ్రహ్మశ్రీ మేడవరపు సంపత్ కుమార్
M.A సంస్కృతం
ప్రింట్ బుక్ కావలసినవారు
మోహన్‌పబ్లికేషన్స్
అజంతా హోటల్ ఎదుట, కోటగుమ్మం,
రాజమహేంద్రవరం - 533101.
ఫోన్ : 0883 - 2462565, సెల్ : 9032462565
వెల :
200/-

*Good Luck*

# **Transit results** in **"Jaimini Astrology"**

**-Dileep.T**

In this article , I would like to present one of the most important , fascinating and exciting features in Jaimini Astrology i.e transit. We can predict the results not only based upon dasha system but also based on transit also . The amalgamation of dasha results and transit results leads to correct predictions with perfect timing of events. Transit helps us in perfect timing of events in addition to dasha , which provides broader prespective of timing of events. In this article we use kheta dasha in correlation with transit for effective perfect results .

In one of my previous articles , I have explained about "yogada" planet. I would once again give a brief introduction of yogada and kevala planet which we use extensively in this article.

**Yogada :**

Below is the criteria for planet becoming yogadha status, if a planet at least satisfies any one of these points or all the points mentioned below.

1) The moon posited sign lord if aspects moon and ascendent simultaneously.
2) Any planet which aspects ascendant , Navamsa(D9) ascendant , drekkana(D3) ascendant.
3) Any planet which aspects ascendant , Navamsa(d9) ascendant .
4) Any planet which aspects ascendant,drekkana(d3) ascendant.
5) Any planet which aspects ascendant , hora ascendant , Ghatika ascendant
6) Any planet which aspects navamsa ascendant, drekkana(d3) ascendant

*Below are the transit results of all the planets mentioned in Jaimini .*

TABLE 1

| PLANET | YOGADA | RESULT |
|---|---|---|
| Sun with benefics transits | Yogadha sign | Secure govt job |
| Sun with malefics/debilitated Transits in | Yogadha sign | Lose job |
| If moon transits | Yogadha sign | Happiness |
| If mercury transits | Yogadha sign | Happiness by vedic rituals- activities |
| If jupitor transits | Yogadha sign | Secures govt job |
| If venus transits | Yogadha sign | Marriage happens,honours received |
| If Saturn transits | Yogadha sign | Mental anguish |
| If rahu transits | Yogadha sign | Loses reputation, bad activity Things,harm others |

Similarly , the results are to be judged when benefics or malefics transit the trikonas/trines of the dasha signs. Benefics if transits good results and malefics if aspects bad results occur.

**SPHUTA YOGA ASCENDENT**

Add the longitude of yogadha planet with the ascendant lord longitude and divide the result with 2 gives sphuta yoga ascendant.

**Example :**

Let us assume ascendant lord is Mars with longitude if 3(signs completed) , we write as 3(signs) 17(deg) 20(min) 20(sec) .10(milli sec). Similarly let us assume yogadha planet longitudes are 7(signs) 1(degree) 43(min) 10(sec).30(milli sec). we add the above 2 longitudes and divide by 2 .

3(s) 17(deg) 20(min) 20(sec).10(milli sec)

+

7(s) 1(deg) 43(min) 10(sec).30(milli sec)

Result

10(s) 19(deg) 03(min) 30(sec).40(milli sec)

/

dividing by 2 , we get

5(s) 9(deg) 31(min) 17(sec).5(milli sec)

*Below are the transit results of sphuta yoga ascendant.*

**TABLE 2:**

| PLANET | SPHUTA ASC | RESULT |
|---|---|---|
| If sun transits | Sphuta yoga asc | Secures govt job |
| If mars transits | Sphuta yoga asc | Gets ulcers,boils and involves in quarrels, caught in Fire hazards |
| If strong moon transits | Sphuta yoga asc | Gets Job from foreign countries |
| If mercury transits | Sphuta yoga asc | Gains from business and money from litig ations are expected |
| If jupitor transits | Sphuta yoga asc | Male progeny is to be Expected |
| If venus transits | Sphuta yoga asc | Gets fecilitation Honours and money |
| If Saturn transits | Sphuta yoga asc | Troubles due to quarr els and ill-health |

| | | |
|---|---|---|
| If rahu transits | Sphuta yoga asc | Injuries due to fall or<br><br>Quarrels are feared. |
| If ketu transits | Sphuta yoga asc | Pilgrimage is expected |

In the absence of yogadha planet, kevala planet has to be taken and if kevala also absent ,then lord of the moon sign has to be taken to get the sphuta yoga ascendant. The above results will also occur if the concerned planet transit/aspects from trine signs of the sphuta yoga ascendant.

Kevala:

If lord of the moon sign aspects moon OR sign ascendant then that moon lord is kevala planet.

Miscellaneous sign yogas

1) Find out the sign obtained by adding the longitudes of any planet to the yogadha to get specific planet results.

## TABLE 3

| PLANET | YOGADA | RESULT |
|---|---|---|
| If jupitor longitudes | Added with yo-gadha planet lon gitudes. | If jupitor transits in Trines(1/5/9) Signs of the added resultant sign, male progeny is expected. |
| If venus longitudes | Added with yo-gadha planet lon gitudes | If venus transits to the 7th house of the added result sign, marriage happens |
| If mars longitudes | Added with yo-gadha planet lon gitudes | If mars transits to the 3rd house of the added res ult sign, birth of broth er is expected |
| If mercury longitudes | Added with yog adha planet lon gitudes | Native will be popular Amoung kin and kith |

2) Find out the sign obtained by adding the longitudes of ascendent lord to the 8th house lord longitudes to get specific planet results.

a) When Saturn and rahu transits the trines of this sphuta yoga ascendant death of the native is indicated.

b) When debilitated planet transits the sphuta yoga ascendant or its 8th house humilitations or insults are indicated.

c) When malefic planet transits , loss of money may be expected and contrary results( money gains ,honours) are indicated when exalted planet transits .

d) If the transit planet is in malefic navamsa , job troubles

e) If transit planet is conjunct with rahu, imprisonment is indicated.


If a good astrologer should make a proper verification with above mentioned rules , his predictions will never go wrong.

**My research findings**

Table 1 and 2 predictive results are mainly on yogada and ascendent lord longitudes addition and addition of ascendent lord and $8^{th}$ lord respectively. Here the results are specific to native itself. What if we add the ascendant lord and $9^{th}$ house lord or yogadha addition to 9th lord and division by 2 for getting

the resulted sign to predict the results pertaining to ninth house(father) , for $3^{rd}$ house lord (brother) ,for $4^{th}$ house lord(mother) , for $10^{th}$ house lord(career)etc.. I have experimented in some areas and the results are quite brilliant. Rest of the results are quite straight forwarded as explained in classics.

Example : Birth date: May 21. 1957; 19:53 pm: Kakinada




Yogada planet: Mercury AK = Merc(considered highest minutes not degrees )
Kheta dasha:

Taurus dasha : 1957 + 12 = 1969

Aries dasha : 1969 + 3 = 1972

Pices dasha : 1972 + 8 = 1980

Aquarius dasha : 1980 + 10 = 1990

Capricorn dasha : 1990 + 3 = 1993

Sagittarius dasha : 1993 + 9 = 2002.

Scorpio dasha : 2002 + 6 = 2008

Libra dasha : 2008 + 8 = 2016

Virgo dasha : 2016 + 6 = 2022

Younger brother birth: Dob 1-8-1960

Brother born during native taurus dasha period. let us add lagna lord mars longitudes to the 3rd house lord saturn longitudes . we have

7(signs) 18(deg) 35(min) 21(sec). 43

+

2(signs) 17(deg) 23(min) 37(sec).02

----------------------------------------------------

9 35 58 58.02

.The above result comes to 10th sign. Capricorn. If we look at the transit chart, transit/lagna lord and also natural bhatru karaka Mars is posited in taurus aspects capricorn. 3rd lord saturn , natal jupitor(5th lord and matru karaka) and bhatru karaka venus aspects Capricorn. When we consider Taurus dasha as ascendant and count each sign as bhava , 3rd bhava which is bhatru bhava is pices. The transit jupitor , 4/5th lord and transit Saturn and yogadha planet mercury aspects this sign.

Father died( Nov 3,1969)

Adding the lagna lord mars and 9th lord moon longitudes . we get

10(signs) 05(deg) 47(min) 09(sec). 55

+

2(signs) 17(deg) 23(min) 37(sec).02

---------------------------------------------------

12 23 10 46.57

The above comes to aries sign. Here 12th sign pices which is completed and leads to again 1st sign Aries. As per dasha at that time was aries . So both the dasha and the added result sign was aries itself. Here Transit rahu/ketu both aspects aries sign. Functional 3rd lord and natural malefic transit Saturn was posited in aries and gets debilitated and also natal saturn aspects aries. All the above results were the causes of the natives father death.

<u>Mother died( Jan 25,1993)</u>

According to table 2. Add the yogadha mercury planet longitudes with 4th lord Saturn and divide by 2.

0(signs) 16(deg) 59(min) 17(sec). 52

+

7(signs) 18(deg) 35(min) 21(sec).43

---------------------------------------------------

7 35 34 38.95

/

2

4 2 32 19.47

It comes to leo dasha just entered. So natal rahu/ketu both aspects leo. At that time, running dasha was capricorn . Transit rahu/ketu both aspects capricorn sign. Take capricorn dasha as ascendant . Since it is even dasha , count the bhava signs reverse order. So capricorn is first bhava, sagittarius as second bhava , scorpio as third bhava, libra as fourth bhava. Fourth bhava is mother house . So libra sign has natal rahu and transit ketu aspects libra. All the above results were the causes of the natives mother death.

First child born( June 14,1977)

According to table 2. Add the yogada mercury planet longitudes with ascendent lord mars and divide by 2.

0(signs) 16(deg) 59(min) 17(sec). 52

+

2(signs) 17(deg) 23(min) 37(sec).02

----------------------------------------------------

2 34 22 54.54

/

2

1 17 11 27.27

So the resultant sign is taurus. At that time, transit jupitor , yogada mercury is posited in this sign . In table 2, point 5- fully satisfies here. "*When Jupitor transits in sign of the sphuta yoga lagna , male_child is expected"*. At that time, running dasha was aquarius sign. Putra karaka saturn aspects this sign. All the above rules were the cause of the natives first male child birth.

Second progeny born( March 30,1980)

According to table 3. Add the yogada mercury planet longitudes with jupitor longitudes to get the final resultant sign ascendant.

0(signs) 16(deg) 59(min) 17(sec). 52

+

4(signs) 28(deg) 35(min) 48(sec).56

----------------------------------------------------

4 45 35 06.08

It comes to leo sign. At that time transit jupitor , transit putra karaka Saturn , transit ascendent lord mars was in leo sign. Natal jupitor posited in leo sign. In table 3, first point fully supports here. "*If transit jupitor transits in resulted sign , male progeny is expected"*. All these factors bestow the male child.

Younger brother died(july $7^{th}$, 2014)

According to table 2. Add the yogada mercury planet longitudes with third lord saturn and divide by 2.

0(signs) 16(deg) 59(min) 17(sec). 52

+

7(signs) 18(deg) 35(min) 21(sec).43

---------------------------------------------------

7 35 34 38.95

/

2

4 2 32 19.47

It comes to leo dasha just entered. So natal and transit rahu/ketu both aspects leo sign. At that time, libra dasha is running. So dasha sign has both natal and transit rahu position. Taking sign dasha as ascendant, 3rd sign which is younger brother bhava is Sagittarius. Trine signs of this bhava has transit ketu(Aries) which is natural gk aspects sagittarius. All the above factors lead to the death of the native brother.

Job loss and wealth loss( 1998 Sept 1 – 1998 Dec 15)

Job loss:

Regarding job loss, add the yogada planet longitudes with the 10th lord sun longitudes and divide by 2.

0(signs) 16(deg) 59(min) 17(sec). 52

+

1(signs) 07(deg) 00(min) 16(sec).46

---------------------------------------------------

1 23 59 33.98

/

2

0 5 29 38.98

The resulted sign is first sign aries. Transit rahu was in leo sign, aspects[Jaimini] and it was in trine with Aries. Transit ketu aspects aries sign . Transit saturn in aries sign and it is debilitated. Saturn conjoins with natal ketu which is a bitter enemy. At that time Sagittarius dasha was running. The trine signs are aries and leo were posited with debilitated transit saturn and transit rahu respectively.

Wealth loss :

Here wealth comes [ fixed assets]. It is 4th house.

According to table 2. Add the yogadha mercury planet longitudes with 4th lord saturn and divide by 2.

0(signs) 16(deg) 59(min) 17(sec). 52

+

7(signs) 18(deg) 35(min) 21(sec).43

--------------------------------------------------

7 35 34 38.95

/

2

4 2 32 19.47

The resulted sign comes to 5th sign. Leo sign. Transit rahu posited in this sign and debilitated transit Saturn aspects this sign and it also in trine to this sign. Moreover transit ketu was in 4th house ( wealth house ) from birth ascendant.

At that time sagittarius dasha was running. The trine signs are aries and leo, were posited with debilitated transit saturn and transit rahu respectively. So wealth lost.

Lost reputation in 2002 ending:

In Miscellaneous sign yogas of point 2.

Find out the sign obtained by adding the longitudes of ascendent lord to the 8th house lord longitudes to get specific planet results.

2(signs) 17(deg) 23(min) 37(sec). 02

+

0(signs) 16(deg) 59(min) 17(sec).52

---------------------------------------------------

2 34 22 54.54

The resulted sphuta yoga ascendant comes to gemini sign.

Coming to the point 2b :

Here if gemini or its 8th house Capricorn are posited with debilitated or exalted malefic planets or if malefics aspect these signs , humiliations or insults takes place.

In 2002 ending year, exalted rahu and exalted ketu aspects gemini 8th house which is capricorn sign. Exaltation of malefic planets is even more dangerous, since it is gaining more strength for doing harm.

The dasha running at that time was scorpio sign. Transit ketu transits in scorpio sign. All these factors leads to humilitations of the native.

Piligrimage in Sept 2017

Native went to piligrim centers. According to Table 2, Add the yogadha planet longitudes with the birth ascendent lord mars longitudes and divide by 2.

0(signs) 16(deg) 59(min) 17(sec). 52

+

2(signs) 17(deg) 23(min) 37(sec).02

---------------------------------------------------

2 34 22 54.54

/

2

1 17 11 27.27

The sphuta yoga ascendant comes to 2nd sign , Taurus sign. According to Table 2, last point, " if ketu transits or in trine/aspects sphuta yoga ascendant ,

piligrimage is expected". At that time, transit ketu just entered to capricorn sign and it is in trine and aspects taurus sign. In 2017 sept , virgo sign dasha is

running. Taking virgo sign as ascendant, 9th house related to piligrimage, piligrim centers etc.. Since virgo is even sign ,counting from ascendant in reverse manner comes capricorn. Here transit ketu is in 9th house , capricorn. So here sphuta yoga ascendant and 9th house of current dasha sign is taurus and capricorn respectively and they are in trines to each other. So all the above factors leads the native to visit piligrim centers.

*GOOD LUCK*

# వివాహ యోగము

-P.V.రమణ

వివాహం గృహస్థాశ్రమానికి జీవగర్ర. జీవిత పరిపూర్ణత్వానికి ఇది ప్రథమ సోపానం. “అష్టవర్షాత్భవేత్కన్యా”- అని పూర్వకాలములో ఎనిమిదవ యేటనే వివాహం చేసేవారు. ఆ కాలంలో అది సాంప్రదాయంగా ఉండేది. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది, అత్యధిక వివాహాలు వధూవరుల యవ్వన కాలంలోనే జరుగుతున్నాయి. కొంతమందికి యవ్వనమంతా వృధా అయ్యాక వివాహాలు జరుగుతున్నాయి. మరి కొందరి జీవితాలలో వైవాహిక జీవనమే ఉండడం లేదు. ఇంకొందరి జీవితాలలో రెండు లేదా బహు వివాహాలు సంప్రాప్తమవుతున్నాయి. ఇలా స్త్రీ - పురుషుల జీవితాలలో వివాహ యోగ్యతల విషయంగా ఇటువంటి వ్యత్యాసం ఎందుకు కలుగుతున్నది అనే విషయాన్ని జ్యోతిశాస్త్ర రీత్యా, గ్రహప్రభావము లో మార్పా లేక మానవ స్వభావంలో మార్పా అనే విషయం, శాస్త్రవిధి ని అనుసరించి పరిశీలిద్దాము:

జైమినీ శాస్త్రములో వివాహ, వైవాహిక జీవితం గురించి ఉపపదం స్పష్టం జేస్తుంది. ఉపపదంతో పాటు తద్వితీయము, సప్తమము, ఉపపదాధిపతి, ఆత్మకారకుడు, ఆరూఢపదములను ముఖ్యముగా పరిగణించాలి.

1) ఆరూఢ, దారారూఢములు ఒకటి యైనను, సమసప్తకము పట్టినను, ఆరూఢ తృతీయము దారారూఢము అయినను,

2) ఆరూఢాత్తు సప్తమాధిపతి ఆరూఢమందుండగా, ఆ ఆరూఢాధిపతి సప్తమాధిపతిని చూచుట, సమసప్తక స్థితి, పరివర్తన వలన,

3) ఆరూఢాధిపతి ఆరూఢమునందుండగా, దారారూఢాధిపతి గానీ ఆరూఢాధిపతి గానీ ఆరూఢ ద్వితీయము నందు స్థితినొందుట,

4) రాజ్యారూఢాధిపతి ఆరూఢమందుండుట లేదా ఆరూఢ రాజ్యారూఢములకు పరివర్తన కలుగుట,

5) ఆరూఢ సప్తమాధిపతి గానీ, దారారూఢాధిపతి గానీ శుక్రునితో కలిసి ఆరూఢమునకు గానీ దారారూఢమునకు గానీ ఆరూఢ సప్తమమునకు గానీ ద్వితీయమందుడుట, మొదలగునవి శీఘ్ర వివాహమునకు కారణమవుతాయి.

ఉదాహరణము: 1 (పురుష) 1-10-1962, 21.30 గం. నరసరావుపేట

| | | | |
|---|---|---|---|
| | | ల | |
| (గు) | రాశి | | కు రా |
| (శ) | | | కే |
| | | చం శు | ర (బు) |

| | | | |
|---|---|---|---|
| | (శ) కే | ల ర శు | |
| చం | నవాంశము | | కు |
| (గు) | | | (బు) |
| | | రా | |

| | | | |
|---|---|---|---|
| AL $A_7$ UP(M) | $A_8$ | | |
| | ఆరూఢము | | |
| $A_3$ $A_9$ $A_{11}$ | | | |
| $A_2$ $A_{10}$ | | $A_4$ $A_6$ UP(V) | $A_5$ |

ఈ జాతకులు వేదపండితులు. స్మార్త విద్య యందు నిపుణులు. వీరికి గురు సాంప్రదాయమును అనుసరించి బాల్య/శీఘ్రవివాహము.

ఆరూఢలగ్నము, దారారూఢము, ఉపపదం, ఏకరాశిస్థితి. దారారూఢాధిపతి బుధుని వీక్షణ మరియు పుత్రారూఢ స్థితరా ఆరూఢలగ్నమునకు సప్తమము నందు ఉండుట మరియు ఉపపదం, తదధపతికి, రవి-బుధుల మరియు చంద్ర-శుక్రుల వీక్షణ. బుధుని ఉచ్ఛ స్థితి, శుక్రుని మూలత్రికోణ స్థితి, చంద్రునితో కలయిక విశేషము. ఆత్మకారకుడు గా చంద్రుడు, శుక్రునితో కలయిక విశేషము. శుక్రుడు భాగాధిక గ్రహముగా తుల యందు స్థితినొందుట, ఉపపదాధిపతి గురువుని వీక్షించుట, ఆత్మకారకుని స్థితికి వ్యయమందు రవి-బుధుల స్థితి, బుధుని ఉచ్ఛ స్థితి మరియు పుత్రారూఢము అగుట. ఆరూఢలగ్నము, దారారూఢము, పుత్రారూఢము, ఉపపదం పరస్పర సంబంధము విశేష యోగము.

6) కారకాంశ (లగ్న)ము నకు పాపార్గళము, కారకాంశ (లగ్న)ము నందు గాని, సప్తమము నందు గాని పాప గ్రహ స్థితి,

7) కారకాంశ లగ్నాత్తు సప్తమాధిపతి ఆ రాశికి త్రికస్థానముల యందు స్థితినొందుట,

8) ఉపపదమందు రాహు-కేతువులందు ఒకరుండుట మరియు ఉపపదమునందు గాని తద్వితీయు నందు గాని పాపులు స్థితినొందుట,

9) కారకాంశ(లగ్న)మందు గానీ, ఉపపదము నందు గానీ రవి,శనుల కలయిక గానీ , రవి, శనులకు సమసప్తకము గానీ కలుగుట,

10) ఆరూఢమునకు దారారూఢము దూరముగా ఉండుట లేదా తదధిపతులు స్థితి, సంబంధ రీత్యా దూరముగా నుండుట లేదా ఆరూఢ తత్సప్తమాధిపతి కలిసి ఆరూఢమునకు త్రిక స్థానములయందు స్థితి నొందుట,

11) ఆరూఢ-దారారూఢాధిపతులకు గానీ, ఆరూఢ-కోశారూఢాధిపతులకు గానీ కలిసి ఆరూఢమునకు త్రిక స్థానములందు స్థితినొందుట వలన ,

వివాహము ఆలస్యమగుట, వివాహిక యోగ్యతల విషయంలో ఇబ్బందులు, కుదిరిన వివాహములు భంగమవ్వడం లాంటివి మొదలగు ఇబ్బందులు లాంటివి ఉంటాయి.

ఉదాహరణము: 2 (పురుష) 21-9-1958, 15.20 గం. మఛిలీపట్నం.

| | | | |
|---|---|---|---|
| కే | | కు | |
| | రాశి | | |
| ల | | | బు శు |
| చం | శ | గు | ర రా |

| | | | |
|---|---|---|---|
| కే | | ల | |
| ర కు శ | నవాంశము | | |
| | | | |
| గు | | బు శు | చం రా |

| | | | |
|---|---|---|---|
| | | $A_3$ $A_7$ | $A_4$ $A_{10}$ UP(M) |
| | ఆరూఢము | | $A_9$ |
| | | | $A_2$ UP(V) |
| | $A_5$ $A_{11}$ | $A_6$ $A_8$ | AL |

ఈ జాతకునిది ఆలస్య వివాహము. 40 సం. పైబడిన తర్వాత వివాహము జరిగినది. ఆరూఢ లగ్నము నందు రాహువు, తదధిపతి బుధుడు, ఆరూఢమునకు వ్యయ స్థితి.

అత్యధికి కళలు కలిగిన గ్రహముగా రవి ఆత్మకారక గ్రహమయి రాహువుతో కలయిక. భాగాధిక గ్రహముగా శని వృశ్చిక స్థితి. ఉపపదం మిథునం అయి, తదధిపతి బుధునికి ద్వితీయమందు రాహువు స్థితి. దారారూఢము నందు కుజ గ్రహము, శని వీక్షణ, శని పుత్ర పద సంబంధమొందుట. ఆరూఢమునకు దారారూఢము దూరముగా నుండుట, తదధిపతులు కలిసి ఆరూఢమునకు వ్యయ స్థితి మరియు శని-కుజ

సంబంధము ఆలస్యమునకు కారణమయినది. ఆరూఢమునకు ద్వితీయ వ్యయము నందు శుభ గ్రహ స్థితి విశేషము. కారకాంశ(లగ్న)ము కుంభము కాగా, అందు శని-కుజ స్థితి, తద్వితీయమున కేతు స్థితి, ద్వితీయమునకు చంద్ర-రాహుల దృష్టి ఉండుట మరియు గురు దృష్టి వలన దోష భంగము అయి వివాహ యోగ్యత కలిగినది.

12) ఉపపదము నందు గాని , తద్వితీయము నందు గాని పాపులు స్థితినొందుట, వారికి శుభ దృగ్యోగము కలుగుట,

13) ఉపపద ద్వితీయమునందు నీచ గ్రహముండుట లేదా ఆ ద్వితీయాధిపతి నవాంశము నందు నీచ స్థితిని పొందుట,

14) ఉపపదము నందు, తద్వితీయము నందు పాపులుండుట,

15) జన్మ లగ్నమునకు, ఆరూఢ లగ్నమునకు, కారకాంశ లగ్నము నకు సప్తమము నందు పాపులు స్థితి నొందుట,

16) ఆరూఢ, కోశారూఢ, దారారూఢములందు పాపులుండుట,

17) కారకాంశ యందు గానీ, ఉపపదము నందు గానీ, రాహు-కేతువులలో ఒకరుండి శుక్రుడు బలహీనమగుట,

18) ఉపపదాధిపతికి ఉచ్ఛ స్థితి, మరియు ఉపపదం మిథున-కన్యలు అయి, శుభ గ్రహ సంబంధము లేకుంటే,

రెండు లేక మూడు వివాహములు లేదా బహు వివాహములు అయ్యే అవకాశము ఉంటుంది.

ఉదాహరణము: 3 (పురుష) 14-2-1962, 10.24 గం. చీరాల.

| | | | |
|---|---|---|---|
| | ల | | చం |
| ర శు | రాశి | | రా |
| శ గు కు (బు) కే | | | |
| | | | |

| | | | |
|---|---|---|---|
| | శ | కు (బు) | ల |
| రా | నవాంశము | | |
| | | | కే |
| | శు | ర చం | గు |

| | | | |
|---|---|---|---|
| $A_8$ | | $A_4$ $A_6$ | $A_7$ |
| $A_9$ UP(M) | ఆరూఢము | | $A_9$ |
| $A_{10}$ | | | $A_3$ $A_5$ |
| $A_{11}$ | $A_2$ UP(V) | AL | |

ఈ జాతకులకు రెండు వివాహములు జరిగినవి. మొదటి వివాహమునకు రెండవ వివాహమునకు సుమారు 16 సంవత్సరముల వ్యత్యాసము ఉన్నది. కోర్టు ద్వారా విడాకులు పొందిన తర్వాత రెండవ వివాహము అయినది. అనుకూల దాంపత్యమని చెప్పవచ్చును. భాగాధిక గ్రహము గురువు. ఆత్మకారక గ్రహము రవి. ఆరూఢ, దారారూఢ అధిపతులు, ఉపపదము మరియు తదధిపతి సంబంధమునొందుట. ఉపపద వ్యయము నందు రాజ్యారూఢమగుట, అందు శని-కుజ-గురు-కేతు-బుధ సంబంధము, ఆరూఢ, కోశారూఢ, దారారూఢాధిపతులకు పాపగ్రహ సంబంధము కలుగుట, ఉపపదము కుంభము కాగా, తదధిపతి శని ఉపపదమునకు వ్యయస్థితి. ఉచ్ఛ కుజ సంబంధము, కేతు సంబంధము, నీచ గ్రహ సంబంధము మరియు కారకాంశమునకు ద్వితీయమున నీచగ్రహ స్థితి గమనించ వచ్చును.

19) ఉపపదమునకు గానీ తదధిపతికి గానీ కేతు సంబంధము మంచిది కాదు. ఇతర శుభ గ్రహ సంబంధము స్వల్పముగా ఉండి, పాప గ్రహ సంబంధము అధికముగా ఉన్నట్లయితే ఆ వివాహ బంధము విడిపోతుంది.

20) ఉపపదమునకు తదధిపతికి శని-కుజుల సంబంధము వలన విడాకులు పొందుతారు.

అయితే గురు-బుధ-శుక్ర సంబంధము వలన దోషాలు భంగమవ్వడం, పునర్వివాహం జరగడం, వివాహ యోగ్యతలు ఏర్పడడం లాంటివి ఉంటాయి.

ఉదాహరణము: 4 (స్త్రీ) 20-9-1980, 3.42 గం. నాగాయలంక.

| | | | |
|---|---|---|---|
| | | | |
| | రాశి | | శు రా |
| చం కే | | | ల గు |
| | | కు | ర బు శ |

| | | | |
|---|---|---|---|
| | ల కు | | |
| శ రా | నవాంశము | | బు |
| ర చం | | | కే |
| గ శు | | | |

| | | | |
|---|---|---|---|
| | $A_3$ $A_7$ $A_5$ UP(M) | $A_6$ | |
| | ఆరూఢము | | UP(V) |
| $A_8$ | | | |
| $A_{11}$ | | AL | $A_2$ $A_4$ $A_{10}$ |

ఈ జాతకురాలికి మూడు వివాహములు జరిగినవి. ఆత్మ కారకుడిగా చంద్రుడు, భాగాధిక గ్రహముగా గురువు, కారకాంశమునకు ద్వితీయము నందు శని రాహు స్థితి. ఆరూఢ లగ్నము నందు, ఉపపదము సప్తమము నందు కుజ స్థితి. ఆరూఢ, కోశారూఢ, దారారూఢములకు పాపగ్రహ సంబంధము. ఆరూఢ వ్యయము రాజ్యారూఢమగుట.

శుక్ర-రాహువుల కలయిక ఆరూఢాధిపతికి రాహు సంబంధము. ఉపపద, ద్వితీయ సప్తమాధిపతికి రాహు సంబంధము. ఉపపద సప్తమున కుజ స్థితి.

అయితే, ఆరూఢ, కోశారూఢ, భాగ్యారూఢ, దారారూఢములు, ఉపపదములు పరస్పర సమసప్తక స్థితినొందుట. తదధిపతులకు కేంద్ర స్థితి వలన వైవాహిక జీవనము చివరకు అనుకూలము అయినది.

21) ఉపపదమునకు ద్వితీయములో ఆ స్థానాధిపతి ఉచ్ఛ నొందియుంటే జాతకుని జీవిత భాగస్వామి గొప్ప / మంచి / అనుకూలత గల కుటుంబం నుండి లభిస్తుంది..

22) ఉపపదాధిపతిని కేతువు చూస్తే వివాహము కాదు. ఉపపదంలో కేతువు ఉన్నా వివాహము జరగదు. అయితే, ఉపపదం మీద గానీ, ఉపపదాధిపతి మీద గానీ గురు-శుక్రుల దృష్టి , సంబంధము ఉంటే దోషాలు భంగమవుతాయి.

23) లగ్నపదం, దారాపదం పరస్పరము షష్ఠ, అష్టమ, వ్యయములయితే దాంపత్యం శత్రు పూర్వకముగా ఉంటుంది.

24) లగ్నాధిపతి వక్రించియుండగా ఉపపదమునకు గానీ తదదిపతికి గానీ కేతువు దృష్టి, సంబంధము ఉంటే భార్య / భర్తవియోగము. శుభగ్రహ దృష్టి వలన దోషం భంగం అవుతుంది.

25) కారకాంశయందు గానీ, దాని సప్తమము నందు గానీ రాహు/కేతువులు గానీ, కేతు-రాహువులు గానీ ఉండుట లేదా ఆ రెండు స్థానముల యందు పాపగ్రహములు ఉండుట,

26) ఉపపదము, తద్వితీయము నందు పాపులుండుట,

27)ఆరూఢ, దారారూఢ, ఉపపద, చంద్ర లగ్నములకు సప్తమము నందు పాపులుండుట లేదా పాపార్గళస్థితి

28) ఉపపదద్వితీయాధిపతికినీచస్థితి,రాశి లో గాని లేదా నవాంశము లో గాని,

29) ఉపపదమునకు ద్వితీయము, ఆత్మకారకుని స్థితికి ద్వితీయము పాపగ్రహ సంబంధము / దృష్టివలన,

వైవాహిక జీవనము నందు అసౌకర్యము, వివాహ విషయమునకు అవరోధము మరియు వైవాహిక జీవన భంగమునకు అవకాశము ఉంటుంది.

ఉదాహరణము: 5(పురుష) భర్త 18-2-1970, 7.30 గం. విజయవాడ.

(స్త్రీ)భార్య 15-11-1974, 9.30 గం. పొన్నూరు.

## భర్త

| | | | |
|---|---|---|---|
| కు | శ | | చం |
| ల శు ర రా | రాశి | | |
| బు | | | కే |
| | | గు | |

| | | | |
|---|---|---|---|
| రా | ల బు | | శ చం |
| కు | నవాంశము | | |
| గు శు | | | |
| | ర | | కే |

## భార్య

| | | | |
|---|---|---|---|
| | | కే | (శ) |
| గు | రాశి | | |
| | | | |
| ల | చం శు రా | ర కు బు | |

| | | | |
|---|---|---|---|
| కు | | (శ) | ర కే |
| గు | నవాంశము | | ల శు |
| బు | | | |
| రా | | చం | |

| | | | |
|---|---|---|---|
| | | $A_2$ $A_6$ $A_8$ | AL $A_9$ |
| $A_3$ | ఆరూఢము | | $A_{10}$ UP(V) |
| | | | $A_5$ $A_7$ |
| | $A_4$ UP(M) | | |

| | | | |
|---|---|---|---|
| $A_8$ | AL $A_5$ | $A_6$ | |
| $A_7$ PL | ఆరూఢము | | |
| $A_4$ | | | |
| $A_9$ $A_{11}$ | $A_2$ $A_{10}$ UP(M) | $A_3$ | UP (V) |

ఈ జాతకులు ఇరువురు భార్యా భర్తలు. వీరిరువురికి 1999 సం.లో వివాహము జరిగినది. వైవాహిక జీవనంలో సఖ్యత లేదు. ఇరువురి చంద్రులు షష్ఠాష్టక స్థితి, ఇరువురి ఉపపదములు ద్విద్వాదశ స్థితి, భర్త జాతకమునందలి ఉపపదాధిపతికి ద్వితీయమున నీచ శని, వ్యయమున శుక్ర రాహు స్థితి, భార్య జాతకమునందలి ఉపపదము నందు రవి-కుజ స్థితి మరియు ద్వితీయమున తదధిపతి శుక్ర-రాహు-నీచ చంద్ర స్థితి, భర్త జాతకమందు ఆరూఢ, దారారూఢ అధిపతుల బుధ-రవుల ద్విద్వాదశ స్థితి మరియు రాహు సంబంధము ఆరూఢ, దారారూఢ, కోశారూఢముల సంబంధము ఇరువురి జాతకములయందు అనుకూలముగా యుండుట వలన సఖ్యత లేనప్పటికీ భార్యా భర్తల బంధం భంగమవ్వలేదు. విడాకులకు వెళ్ళదలుచుకోలేదు.

ఉదాహరణము: 6 (పురుష) భర్త 14-11-1969, 7.49 గం. కందుకూరు.

(స్త్రీ) భార్య 8-5-1976, 13.19 గం. తెనాలి.

**భర్త**

| | | | |
|---|---|---|---|
| | (శ) | | |
| రా | రాశి | | |
| కు | | | కే |
| చం | ల | ర బు శు | గు |

**భార్య**

| | | | |
|---|---|---|---|
| | గు ర శు కే | బు | |
| | రాశి | | శ కు |
| | | | ల చం |
| | | రా | |

| | | | |
|---|---|---|---|
| | కు | బు రా | ర |
| | నవాంశము | | (శ) |
| శు | | | |
| ల | చం కే | | గు |

| | | | |
|---|---|---|---|
| బు రా | | | చం |
| | నవాంశము | | ల శ<br>కు శు |
| | | | గు |
| | ర | | కే |

| | | | |
|---|---|---|---|
| AL $A_5$<br>$A_7$ | | $A_9$ | $A_2$ $A_4$<br>UR(M) |
| $A_8$ | ఆరూఢము | | $A_3$ |
| PL | | | |
| $A_{10}$ | $A_{11}$ | $A_6$<br>UR(V) | |

| | | | |
|---|---|---|---|
| $A_4$ $A_{10}$ | $A_{11}$ | $A_8$<br>UR(M) | |
| | ఆరూఢము | | |
| $A_2$ | | | $A_6$ |
| AL $A_7$ | | $A_3$ $A_9$ | UR(V) |

వీరివురికి వివాహము 1998 లో జరిగినది. ఇరిరువురి మధ్య ఘర్షణ వాతావరణం తరచుగా ఏర్పడుతుంటుంది. విడాకుల వరకు వెళ్ళిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడిప్పుడే అనుకూల్యతగా అనిపించినప్పటికీ వైవాహిక జీవితం భంగం కాదని స్పష్టమవుచున్నది. భర్త జాతకమందు ఆరూఢపదం, దారాపదం, పుత్రపదం మీనస్థితి, గురుదృష్టి, ఉపపదం మిథునమయి, తదధిపతికి శుక్ర సంబంధము మరియు నీచ రవి సంబంధము. ఉపపదమునకు గురుదృష్టి, చంద్రదృష్టి, భార్య జాతకమందు ఆరూఢపదం, దారాపదం కలిసి ధనస్సు స్థితి, ఉపపదం వృషభమయి తదధిపతి ఉపపదమునకు వ్యయమందు గురు, శుక్ర, కేతువులతో కలయిక, ఇరువురి ఉపపదములు ద్విద్వాదశ స్థితి తదధిపతికి కేతు మరియు నీచ రవి సంబంధము వలన ఘర్షణ వాతావరణం అప్పుడప్పుడు అధికమయినప్పటికీ పరిధి దాటదని స్పష్టమవుచున్నది.

ఉదాహరణము: 7 భర్త 17-11-1973, 5.15 గం. సత్తెనపల్లి

భార్య 15-8-1975, 13.15 గం. సత్తెనపల్లి

## భర్త

| | | | |
|---|---|---|---|
| | (కు) | | (శ) కే |
| | రాశి | | చం |
| గు | | | |
| శు రా | ర | ల (బు) | |

| | | | |
|---|---|---|---|
| (బు) | (కు) గు | రా | |
| ల చం | నవాంశము | | ర |
| | | | |
| (శ) | కే | | శు |

| | | | |
|---|---|---|---|
| | $A_7$ | | |
| AL $A_3$ $A_9$ $A_{11}$ | ఆరూఢము | | $A_8$ $A_{10}$ |
| | | | |
| $P_2$ | $A_4$ $A_6$ UP(V) UP(M) | $A_5$ | $A_2$ |

## భార్య

| | | | |
|---|---|---|---|
| | (గు) | కు కే | |
| | రాశి | | ర శ |
| | | | బు (చం) |
| | ల చం రా | | |

| | | | |
|---|---|---|---|
| ల ర చం | (గు) | కు కే | |
| | నవాంశము | | శ |
| | | | |
| బు (శు) | రా | | గు |

| | | | |
|---|---|---|---|
| $A_9$ | | $A_5$ | $A_6$ $A_{10}$ UP(V) |
| | ఆరూఢము | | $A_{11}$ |
| $A_3$ | | | AL(M) $A_2$ |
| $A_4$ | AL(V) $A_7$ | $A_8$ UP(M) | |

వీరిరువురికి 1993 యందు వివాహము జరిగినది. వైవాహిక జీవనము సాఫీగా నడుస్తున్న జాతకములుగా గుర్తించవచ్చు. ఉపపదములు ఇరువురి జాతకములందు ఏకరాశి స్థితి, తదధిపతి శుక్రుడు భార్య జాతకము నందు వక్రస్థితి, భర్త జాతకము నందు రాహువుతో కలయిక, భార్య జాతకము నందు ఆరూఢ, దారారూఢములు జన్మలగ్నము నందు, భర్త జాతకము నందు ఆరూఢలగ్నమునకు తృతీయమున దారారూఢము.

ఆరూఢ, భాగ్యారూఢ, కోశారూఢముల నుండి దారారూఢము మూడవ ఇంట విశేషము, భర్త జాతకము నందలి శుక్రుని ద్విస్వభావస్థితి మరియు రాహు సంయోగముతో పాటు సప్తమ కుజుని అవయోగస్థితిని, భార్య జాతకమునందలి గ్రహస్థితి బలము వలన అవయోగములు బయట పడకుండా ఇబ్బందులను అధిగమించి ముందుకు పోవుట గమనార్హము, భార్య ఉపపద ద్వితీయమున రాహుస్థితి, గురుదృష్టి వలన భంగమయి తదధితి శుక్రుడు బుధునితో చేరుట వలన జీవన పోరాటంలో ఇబ్బందులను అధిగమించుట. గురు దృష్టి వలన శాఖాంతర వివాహము కూడా గమనించవచ్చును.

ఉదాహరణము: 8 స్త్రీ 30-10-1954, 1.46 గం. మఛిలీపట్నం.

| | | | |
|---|---|---|---|
| | | | కే |
| | రాశి | | గు |
| కు | | | ల |
| రా | (శు) చం | ర శ బు | |

| | | | |
|---|---|---|---|
| శ | కు | | ల |
| కే | నవాంశము | | |
| ర (బు) | | | గు రా (శు) |
| | చం | | |

| | | | |
|---|---|---|---|
| $A_4$ UP(V) | | $A_{10}$ | $A_7$ |
| $A_5$ $A_{11}$ | ఆరూఢము | | $A_6$ |
| | | | |
| $A_3$ $A_4$ | $A_2$ $A_8$ UP(M) | $A_9$ PL | |

ఈ జాతకురాలికి వివాహము కాలేదు. వివాహ ప్రయత్నములు జరిగినప్పటికి వివాహ యోగ్యత కలుగలేదు. ఒక విధంగా ప్రేమ విఫలం వలన కూడా వివాహము వైపు మొగ్గు చూపలేదు. ఆరూఢపదం, దారారూఢం సమసప్తక స్థితి. రాహు-కేతువుల సంబంధము. దారాధిపతి బుధునికి రవి-శనుల సంబంధం, ఉపపదము నందు రవి-శనుల స్థితి అవయోగము. ఉపపదాధిపతి శుక్రుడు ద్వితీయము నందు వక్రించి నీచ చంద్రునితో కలిసి యుండుట, రవి-చంద్రులు నీచనొంది ద్విద్వాదశ స్థితి అవయోగము. వివాహమే కాదు, జీవితం కష్టపడడం తోనే గడుస్తుంది, గురు-కుజుల ఉచ్ఛ స్థితి కుడా ఈ జాతకమునకు అవయోగము అయినది.

ఉదాహరణము: 9 స్త్రీ 1-1-1941, 17.30 గం. మచిలీపట్నం.

| | | | |
|---|---|---|---|
| కే | గు (శ) | | ల |
| చం | రాశి | | |
| | | | |
| ర బు | కు శు | | రా |

| | | | |
|---|---|---|---|
| | రా | | |
| ల | నవాంశము | | గు బు |
| శు | | | (శ) కు |
| | | చం కే | ర |

| | | | |
|---|---|---|---|
| AL(M) $A_4$ | $A_3$ | $A_{10}$ UP(V) | AL(V) $A_9$ $A_{11}$ |
| | ఆరూఢము | | $A_8$ |
| | | | $A_7$ |
| $A_5$ | $A_6$ UP(M) | | $A_2$ |

ఈ జాతకులు వీరి భర్త గారికి రెండవ భార్యగా ఉన్నారు. మొదటి భార్య చనిపోవడం వలన వీరిని వివాహం చేసుకున్నారు. ఉపపదం, ఉపపదాధిపతికి కుజ-శుక్ర-గురు-శనిదృష్టి / సంబంధము కారణము, ఆరూఢలగ్నమునకు లాభ పదము ఏకరాశి స్థితి. రాహూ-కేతువుల జైమినీ దృష్టి, రవి-బుధుల దృష్టి. ఆరూఢ, దారారూఢ అధిపతులకు రాహు-కేతు సంబంధము వైవాహిక విషయంలో ఏదో ప్రత్యేకతను సూచించును.

ఉదాహరణము: 10 స్త్రీ 1-12-1944, 12.10 గం. విజయవాడ.

| | | | |
|---|---|---|---|
| | | | (శ) రా |
| ల | రాశి | | |
| శు | | | |
| బు కే | ర కు | చం | గు |

| | | | |
|---|---|---|---|
| | | ల రా | |
| ర (శ) శు | నవాంశము | | |
| గు | | | (బు) |
| కు | చం కే | | |

| | | | |
|---|---|---|---|
| $A_2$ $A_6$ $A_8$ | $A_9$ | PL | AL $A_3$ $A_5$ $A_{11}$ UP(M) |
| $A_7$ | ఆరూఢము | | |
| | | | $A_{11}$ |
| | $A_{10}$ UP (V) | | $A_4$ |

ఈ జాతకులు వీరి భర్త గారికి రెండవ భార్యగా ఉన్నారు. మొదటి భార్య గతించడం వలన సాంప్రదాయ బద్ధంగా రెండవ వివాహం చేసుకున్నారు. వీరికి సవతి సంతానము కూడా ఉన్నది. ఆరూఢలగ్నము, లాభపదము ఏకరాశి స్థితి, తదధిపతికి పదములకు రాహు-కేతు సంబంధము. ఉపపదము నందు శని-రాహుస్థితి, తదధిపతికి కేతు సంబంధము, గురు దృష్టి కూడా ఉన్నా వైవాహిక బంధము సుమారు 40 సం. ఉన్న తర్వాత వైధవ్య యోగము ప్రాప్తించినది.

30) ఉపపదమునకు రాహు సంబంధము వలన కులాంతర వివాహమునకు అవకాశము ఉంటుంది. ఇతర పాపగ్రహ సంబంధము వలన శాఖాంతర లేదా నేటి కాలపు చోద్యంగా సంబంధమును వివాహ బంధము గా కలుపుకునే అవకాశము ఉంటుంది.

31) ఉపపదమునకు, తదధిపతికి శుక్రుడు, రాహువు, సంబంధము ఉన్నప్పుడు ఇష్టపడి కులాంతర , మతాంతర , దేశాంతర వివాహము చేసుకోవడము జరుగుతుంది. ఇటువంటి స్థితిలో ఉపపదమునకు కేతు దృష్టి, సంబంధము ఉన్నప్పుడు ఇష్టపడి చేసుకున్న వివాహము భంగమవడము, ఒక్కోసారి జీవిత భాగస్వామిని దూరం చేసుకోవడం, కోల్పోవడం కూడా జరుగుతుంది.

ఉదాహరణము: 11 స్త్రీ 27-7-1967, 12.45 గం. హైదరాబాదు

| | | | |
|---|---|---|---|
| (శ) చం | రా | | బు |
| | రాశి | | ర గు |
| | | | శు |
| | | ల కు కే | |

| | | | |
|---|---|---|---|
| | బు | | రా |
| ల | నవాంశము | | |
| | | | |
| (శ) గు కు కే | చం | | శ రా |

| | | | |
|---|---|---|---|
| UP(V) | A5 A7 | A4 | AL A9 A11 |
| A3 | ఆరూఢము | | |
| | | | PL |
| A6 | A8 A10 UP(M) | | A2 |

ఈ జాతకురాలు ప్రేమ వివాహము. విదేశీయుడు జీవిత భాగస్వామి. ఆత్మకారకుడు గురుడు, భాగాధిక గ్రహము బుధుడు, దారారూఢ, పుత్రారూఢ రాశికి రాహు సంబంధము. ఆత్మకారకునికి ద్వితీయమున శుక్ర స్థితి. కారకాంశ సప్తమమున రాహువు, జన్మలగ్న సప్తమమున రాహువు, కారకాంశమున శని-కుజ-కేతువులు, ఆరూఢ, భాగ్య, లాభ, ఆరూఢములు ఏకరాశి స్థితి, ఉపపదం వృశ్చికము కాగా తదధిపతి వ్యయ స్థితి కేతుతో కలిసి యుండుట. ఉపపదమునకు రాహువు వీక్షించుట, తృతీయ, పంచమ, నవమ, రాజ్య, వ్యయముల అధిపతుల, గురు-శని-చంద్ర-బుధుల పరస్పర సంబంధము గమనించ వచ్చును.

ఉదాహరణము: 12 పురుష 7- 6- 1950, 22.30 గం. హైదరాబాదు.

| | | | |
|---|---|---|---|
| రా | బు శు | ర | |
| గు చం | రాశి | | |
| ల | | | శ |
| | | | కు కే |

| | | | |
|---|---|---|---|
| కే | | చం | ల |
| కు | నవాంశము | | ర శు |
| గు | | | |
| బు | | | శ రా |

| | | | |
|---|---|---|---|
| AL $A_5$ | UP(V) | | |
| $A_2$ $A_4$ $A_6$ $A_8$ | ఆరూఢము | | $A_{11}$ |
| $A_3$ | | | |
| | $A_9$ UP(M) | $A_{10}$ | $A_7$ |

ఈ జాతకులది ప్రేమ వివాహము. సుఖమయ వైవాహిక జీవితము. ఆత్మకారకుడు గురువు, భాగాధిక గ్రహము బుధుడు. ఆరూఢపదం, దారాపదం సమసప్తక స్థితి. దారాపదము నందు కుజ-కేతు సంబంధము, ఆరూఢ-పుత్రపదము నందు రాహు స్థితి కులాంతర వివాహ సూచితము. ఉపపదము వృశ్చికము కాగా బుధ-శుక్ర వీక్షణ యోగము. ఉపపదాధిపతి కుజునికి కేతు సంబంధము వలన ఇబ్బందులు ఏర్పడినప్పటికీ తదధిపతి బుధునికి శుక్ర సంబంధము, గురు-చంద్రులు బుధ-శుక్రుని వీక్షణ మొదలగు శుభ యోగముల బలము వలన వైవాహిక జీవితము అనుకూలమయినది, కారకాంశము మకరము కాగా, ఉచ్ఛ చంద్రుని వీక్షణ మరియు తృతీయ-పంచమ-సప్తమ-భాగ్య-రాజ్యాధిపతులగు గురు-చంద్ర-శుక్ర-బుధుల సంబంధముతో పాటు లగ్న-ద్వితీయాధిపతి అగు శనిని వీక్షించుట దోషభంగమయి అనుకూలమయినది.

32) ఉపపదంలో శుక్రుడు స్థితి, లేదా ఉపపధిపతి కి శుక్రుని తో సంబంధము ఉంటె అయన వారితో గాని దూరపు/దగ్గర సంబంధము గాని, బంధుత్వ లేదా తెలిసిన వారితో ఇష్టపడిన లేదా ప్రేమించిన లేదా కోరుకున్న లేదా అనుకున్న వ్యక్తితో, లేదా అయిన వారితో వివాహము జరుగుతుంది లేదా జీవిత భాగస్వామి ముందుగా తెలిసిన వారు గానీ, బంధుత్వము గానీ అయి ఉంటారు. అయితే:

అ) ద్వితీయ, సప్తమాధిపతులకు పరస్పరము భాగ్యాధిపతితో ఏదేని సంబంధము,

ఆ) గురువు ధనస్సు లేక మిథున స్థితమయినప్పడు,

ఇ) కుజుడు- శని- సప్తమాధిపతి జాతకంలో ఏదేనీ సంబంధము ఉన్నట్లయితే,

ఈ) తృతీయ, పంచమ అధిపతులకు శుక్రునితో గానీ, పంచమాధిపతితో గానీ, సప్తమముతో గానీ ఏదేనీ సంబంధము పొందినట్లయితే,

ఉ) చంద్రునికి సప్తమాధిపతితో కలిసి ద్వితీయాధిపతి స్థితరాశి సంబంధము వలన ,

ఊ) సప్తమాధిపతి లగ్నస్థితుడయి, లగ్నాధిపతి పాపత్వమొందకుంటే, అనేవి కుడా పరిశీలించుకోవాలి.

**ఉదాహరణము: 13 (పురుష) 29-12-1956, 4.38 గం. బాపట్ల.**

| | | | |
|---|---|---|---|
| కు | | కే | |
| | రాశి | | |
| బు | | | |
| ర | ల శ కు చం శు | | గు |

| | | | |
|---|---|---|---|
| గు | | | |
| | నవాంశము | | ర రా |
| బు కే | | | |
| కు శ | ల శ | | చం |

| | | | |
|---|---|---|---|
| $A_5$ $A_9$ | $A_{10}$ | $A_7$ $A_{11}$ | $A_2$ $A_6$ |
| AL(M) | ఆరూఢము | | |
| | | | $A_4$ $A_8$ UP(M) |
| UP(V) | AL(V) | | $A_3$ |

ఈ జాతకునకు మేనరిక వివాహము జరిగినది .ఉపపదము సింహము కాగా, ఉపపద ద్వితీయమున గురు స్థితి. ఉపపదాధిపతి రవి ధనస్సు యందుండగా గురు దృష్ఠి మరియు వ్యయము నందు చంద్ర- శుక్ర- శని- రాహు స్థితి, ఆరూఢపద సప్తమమున బుధుడు, దారాపద సప్తమున ఆరూఢ- దారారూఢ అధిపతులగు చంద్ర- శుక్రులు, కోశారూఢ- పుత్రారూఢ సప్తమమున గురు స్థితి వలన గురు- చంద్ర- బుధ- శుక్రులకు లగ్న- ద్వితీయ- పంచమ- సప్తమ- భాగ్యాధిపతులకు సంబంధము ఏర్పడినది.

**ఉదాహరణము: 14 (స్త్రీ) 14-9-1974, 8.35 గం. బాపట్ల.**

| | | | |
|---|---|---|---|
| | | కే | శ |
| (గు) | రాశి | | చం |
| | | | ర శు |
| | రా | ల | కు బు |

| | | | |
|---|---|---|---|
| (గు) చం | శ | | బు |
| కు | నవాంశము | | శు కే |
| రా | | | |
| ర | ల | | |

| | | | |
|---|---|---|---|
| | $A_3$ | | AL |
| $A_7$ | ఆరూఢము | | $A_2$ $A_{10}$ UP(M) |
| $A_6$ | | | $A_{11}$ |
| $A_9$ | $A_4$ $A_8$ | $A_5$ | UP(V) |

ఈ జాతకురాలికి బంధుత్వ వివాహము జరిగినది. ఉపపదము సింహము కాగా, అందు తదధిపతి రవి- శుక్రుని స్థితి, రవి- చంద్రుల పరివర్తన గమనించదగినది. వీరిలో ఒకరికి శుక్ర సంబంధము, దారారూఢమున గురువు, సప్తమమున రవి- శుక్ర స్థితి లాభ పదమగుట యోగము, ఆరూఢ ద్వితీయమున చంద్రుడు స్వక్షేత్ర వర్తిగా అనుకూలము మరియు, లగ్న లాభాధిపతులగు రవి- శుక్రులకు సప్తమ వ్యయాధిపతులగు కుజ- బుధులకు, వ్యయమందు సంబంధము. ఉపపద ద్వితీయమున ద్వితీయాధిపతి ఉచ్ఛ నొందుట. మొదట తర్జన భర్జనలు పడినప్పటికి వివాహము అనుకూలమయినది.

33) ఉపపద ద్వితీయమునకు శుభగ్రహ సంబంధము వలన తెలివి, అందము, గుణములతో కూడిన జీవిత భాగస్వామి లభిస్తారు. ఒకరకం గా అదృష్టం అందించే జీవిత భాగస్వామి గా చెప్పవచ్చు, ఇందులో భాగంగానే ,

- ద్వితీయాధిపతి చతుర్ధములో ఉండి, సప్తమాధిపతి శుక్రునితో ఉండగా, సప్తమానికి గురు దృష్టి ఉంటే అదృష్టవంతురాలయిన జీవిత భాగస్వామి లభిస్తుంది.
- ద్వితీయంలో ద్వితీయ సప్తమాధిపతులుండి వాళ్ళు శుక్రుడిని గానీ, బుధుడిని గానీ చూస్తూ ఉంటే అలాంటి యోగం ఉన్న వారికి అపార విద్య, సంపద, ధనము గల జీవిత భాగస్వామి లభిస్తుంది.
- సప్తమాధిపతి ఏదేనీ కేంద్రస్థానంలో ఉండగా చంద్రుడిపై దృష్టి ఉండగా ద్వితీయాధిపతి ఉచ్ఛనొందితే, ప్రాప్తించే భాగస్వామి ధనప్రాప్తికి కారణం అవుతుంది.
- పూర్ణ చంద్రుడిని శుక్రుడు చూస్తూ ఉన్నా, గురు గ్రహ సంబంధమున్నా వివాహానంతర యోగము
- శుక్రుడు ఏదేని ఒక రాశిలో ఉండగా ఉచ్ఛనొందిన ద్వితీయాధిపతితో కలసి ఉండి, చతుర్థాధిపతికి సప్తమాధిపతి వీక్షణ కలిగితే జీవిత భాగస్వామి వలన అదృష్టం కలిసి వస్తుంది.

**ఉదాహరణము: 15 పురుష 24-1-1965, 21.38 గం. ఒంగోలు**

| | | | |
|---|---|---|---|
| | గు | రా | |
| శ | రాశి | | |
| ర | | | |
| బు శు | కే | చం | ల కు |

| | | | |
|---|---|---|---|
| | ర | | |
| బు కే | నవాంశము | | |
| ల చం | | | రా |
| శ | | గు బు శు | |

| | | | |
|---|---|---|---|
| AL $A_5$ UP(M) | | $A_7$ | $A_{10}$ UP(V) |
| $A_2$ $A_6$ $A_8$ | ఆరూఢము | | $A_3$ $A_9$ |
| $A_{11}$ | | | $A_4$ |
| | | | |

ఈ జాతకునకు వివాహము కలిసి వచ్చింది. ఆర్థికంగా మంచి స్థితిలో నిలదొక్కుకున్నారు. అదృష్టం కలిసివచ్చింది. ఉపపదం, ఆరూఢలగ్నం, పుత్రపదం ఏకరాశి యందుండగా ద్వితీయమున గురుస్థితి. ఉపపదమును బుధ-శుక్ర-కుజులు వీక్షించుట, రాజ్యారూఢమును బుధ-శుక్రులు, లాభారూఢమును సప్తమాధిపతి గురువు వీక్షించుట, అష్టమాధిపతి కుజుడు, చతుర్థమును వీక్షించుట. అందున్న లగ్న-ద్వితీయ-భాగ్య-రాజ్యాధిపతులగు బుధ-శుక్రులను చూచుట. షష్ఠమాధిపతి అష్టమమందుండుట యోగము.

**ఉదాహరణము: 16 పురుష 15-5-1975, 6.45 గం. హైదరాబాదు**

| | | | |
|---|---|---|---|
| గు కు | ర | ల బు కే | చం శు శ |
| | రాశి | | |
| | | | |
| | రా | | |

| | | | |
|---|---|---|---|
| కే | శ | ల | |
| చం | నవాంశము | | కు బు |
| శు | | | |
| ర గు | | | రా |

| | | | |
|---|---|---|---|
| $A_{11}$ | $A_2$ | $A_3$ UP(M) | $A_8$ |
| UP (V) | ఆరూఢము | | AL $A_7$ |
| $A_5$ | | | $A_6$ |
| $A_4$ | $A_9$ | $A_{10}$ | |

ఈ జాతకునకు వివాహము ద్వారా యోగము, అదృష్టం, ధనవృద్ధి ఏర్పడినది. ఉపపదం వృషభం కాగా, ద్వితీయమున చంద్ర-శుక్రుల స్థితి విశేష యోగమునకు కారణమయినది, ఉపపదాధిపతి శుక్రుని గురువు వీక్షణ, చంద్ర-శుక్ర-శని-గురు-కుజుల పరస్పర వీక్షణ, లాభారూఢము నందు లాభాధిపతి స్థితి, సప్తమాధిపతితో కలిసి విశేషము, ఆరూఢపదం, దారాపదం ఏకరాశి యందు ఉండుట. తదధిపతి చంద్రుడు ద్వి స్వభావమందు ఉండుట,

అష్టమ-లాభాధిపతియగు గురువు, సప్తమాధిపతితో కలిసి లగ్న-భాగ్య-తృతీయాధిపతులతో సంబంధము కలిగియుండుట వలన వివాహానంతర యోగము పట్టినది.

**జీవిత భాగస్వామి సంప్రాప్తమగు దిశ, ప్రాంతములను నిర్ధారించుటకు:**

34) సప్తమాధిపతి యొక్క భాగ స్ఫుటలను, శుక్రుని యొక్క భాగ స్ఫుటలను కలుపగా వచ్చిన మొత్తము నవాంశ యందు ఏ రాశి అగునో ఆ నవాంశ రాశి

అ) చరరాశియైన – దూరప్రాంతములనుండి,

ఆ) స్థిరరాశియైన – ఒకేప్రాంతం నుండి తత్సమానమైన ప్రాంత సంబంధముగా

ఇ) ద్వి స్వభావరాశియైన – దగ్గరలో యున్న పట్టణ లేదా ప్రాంతముల నుండి

మరియు స్త్రీ జాతకముల విషయమున పై వాటితో పాటు:

ఈ) రవి-చంద్ర-శుక్రులు మరియు సప్తమాధిపతి లగ్నము నుండి చతుర్థములోపు స్థితులయితే సమీప లేదా ఒకే ప్రాంతము నుండి, అదేవిధంగా పంచమము నుండి దశమములోపు ఉంటే దూరము కాని దగ్గర ప్రాంతము నుండి అనే విషయాన్ని పరిగణించి, నిర్ధారించుకోవాలి.

ఉదాహరణము: 17 పురుష 22-11-1963, 23.38 గం. బాపట్ల

| | | | |
|---|---|---|---|
| (గు) | | | రా |
| | రాశి | | |
| శ చం | | | ల |
| కే | శ శు కు బు | | |

| | | | |
|---|---|---|---|
| శు రా | ల | | చం |
| ల చం | నవాంశము | | శ |
| | | | ర |
| | (గు) బు | | కే |

| | | | |
|---|---|---|---|
| $A_8$ | $A_{11}$ | $A_{10}$ | $A_5$ $A_9$ |
| AL | ఆరూఢము | | UP(V) |
| $A_2$ $A_6$ | | | |
| $A_3$ $A_7$ UP(M) | $A_4$ | | |

సప్తమాధిపతి శని – 293.14 + శుక్రుడు – 237.21 =

530.35- 360.00 = 170.35 హస్త- 4 పాదం అయినది.

భార్య సంప్రాప్తమగు ప్రాంతము నిర్ధారించుటకు సప్తమాధిపతి శని మరియు శుక్రుని భాగస్ఫుటలు కలుపగా నవాంశ యందు కటకమయినది. చరరాశి యగుట వలన దూర

ప్రాంతము నుండి భార్య సంప్రాప్తమయినది. బంధుత్వ వివాహము అయినప్పటికి దూర ప్రాంతములో భార్య తరపు వారు నివాసముండుట వలన దిశ నిర్ధారణ స్పష్టమయినది.

ఆరూఢ పదమునకు దారా పదము, శుక్రుని స్థితి దృశ్యార్ధ భాగములో ఉండుట గమనించ వలసిన అంశము.

ఉదాహరణము: 18 భార్య 5-11-1972, 00.50 గం. గుంటూరు.

| | | | |
|---|---|---|---|
| | | (శ) | కే |
| | రాశి | | |
| | | | ల |
| గు రా | బు | ర చం | కు శు |

| | | | |
|---|---|---|---|
| ర | ల శు | కే | |
| | నవాంశము | | గు |
| | | | (శ) |
| | చం రా | బు | కు |

| | | | |
|---|---|---|---|
| | $A_{11}$ | | |
| $A_9$ | ఆరూఢము | | $A_4$ |
| $A_2$ $A_{10}$ UP(M) UP(V) | | | $A_3$ $A_7$ |
| AL $A_5$ | | | $A_6$ $A_8$ |

సప్తమాధిపతి (శని) 55.24 + శుక్రుడు 161.42 = 217.06 - అనురాధా 2 అయినది.

నవాంశము నందు కన్య స్థితి ద్విస్వభావ రాశి యగుట, దగ్గర ప్రాంతము అగు 40 మైళ్ళ దూరము నందు భర్త ప్రాప్తమయినారు. అదే విధంగా రవి-చంద్ర-శుక్రులు చతుర్ధ భావము లోపు ఉండుట. సప్తమాధిపతి రవి-చంద్రుల దృష్టి యందుండుట సమీప ప్రాంతము నుండి సంప్రాప్తమయినారు. ఆరూఢపదం, దారాపదం, దృశ్యార్ధమందు ఉన్నప్పటికి ఆరూఢ పదమునకు దారాపదం దూరమందుండుట గమనించ వలసిన అంశము.

35) దారాకారకుడు, ఉపపదం, దారాపదం, ఆరూఢపదం, తదధిపతుల రాశుల సంబందముగా జీవిత భాగస్వామి జన్మ నక్షత్ర, జన్మరాశి, జన్మ లగ్నములు అయివుంటాయి. అయితే ,

అ) సప్తమాధిపతి స్థిత నక్షత్రము, తదధిపతి స్థిత రాశులు

ఆ) భావస్ఫుట రీత్యా సప్తమ భావ స్థిత నక్షత్రాధిపతి యొక్క నక్షత్రాలు మరియు స్థిత రాశులు

ఇ) సప్తమాధిపతి స్థితి నొందిన రాశి గానీ, సప్తమాధిపతి ఉచ్ఛనొందిన రాశి గానీ, నీచ నొందిన రాశి గానీ, శుక్రుడు స్థిత రాశి

ఈ) లగ్నాధిపతి స్థితి నొందిన రాశ్యాధిపతి స్థిత రాశులు

ఉ) చంద్రుని యొక్క ద్వాదశాంశ

ఊ) చంద్రాష్టక వర్గు నందు అధిక బింధువులు పొందిన రాశి

మొదలయిన వాటితో నిర్ధారణ చేసుకోవోచ్చు. తద్వారా జీవిత భాగస్వామి జాతక విషయాలను అవగతం చేసుకోవచ్చు.

ఉదాహరణము: 19 (పురుష) 3-1-1936, 4.40 గం. బాపట్ల.

| | | | |
|---|---|---|---|
| | చం | | కే |
| శ | రాశి | | |
| కు బు | | | |
| ర రా | ల గు శు | | |

| | | | |
|---|---|---|---|
| కే | | చం | |
| | నవాంశము | | |
| ల బు శ | | | శు |
| గు | | | ర కు రా |

| | | | |
|---|---|---|---|
| AL $A_3$ | $A_{10}$ | $A_7$ $A_{11}$ | |
| $A_4$ | ఆరూఢము | | $A_5$ |
| $A_9$ | | | $A_8$ |
| UP(V) | | $A_2$ $A_6$ UP(M) | |

ఈ జాతకునికి వివాహం 1964 లో జరిగింది. చంద్ర అష్టక వర్గు నందు అధిక బిందువులు పొందిన కన్య రాశి, భార్య జన్మ రాశి అయినది.నవాంశము నందు చంద్ర రాశి అయిన వృషభమునకు ఉచ్ఛ కోణము నందు రాసి యగు కన్య రాశి భార్య జన్మ రాశి అయినది. ఆరూఢ లగ్నమునకు సప్తమ రాశి అయిన కన్య రాశి భార్య జన్మ రాశి అయినది.

ఉదాహరణము: 20 (స్త్రీ) 17-11-1944, 22.41 గం. గుంటూరు.

| | | | |
|---|---|---|---|
| | | | (శ) రా |
| | రాశి | | స |
| | | | గు |
| శు కే | ర చం కు బు | | |

| | | | |
|---|---|---|---|
| | | | శు రా |
| (శ) | నవాంశము | | ర కు |
| చం | | | |
| గు బు కే | ల | | |

| | | | |
|---|---|---|---|
| AL $A_4$ | $A_6$ UP(V) UP(M) | | $A_{10}$ |
| $A_2$ | ఆరూఢము | | $A_{11}$ |
| $A_3$ $A_9$ | | | |
| | $A_4$ $A_5$ | $A_8$ | |

ఈ జాతకురాలి భర్త యొక్క జన్మరాశి, జన్మ నక్షత్ర విషయమున, లగ్నము రీత్యా కోణములు వృశ్చిక-మీనములు అయినవి. చంద్ర రీత్యా మీన-కటకములు అయినవి, సప్తమ భావ స్ఫుటములు 284.17 అగుట, శ్రవణమందు ఉండుట, చంద్ర నక్షత్ర సంబంధము, సప్తమాధిపతి శని నక్షత్ర సంబంధము కావలెను. చంద్ర నక్షత్రములు వృషభం, కన్య, మకరము నందుండుట, ఈ రాశులు లగ్నాత్తు, చంద్రాత్తు కారణములు కాలేదు, శని నక్షత్రములు కటకము, వృశ్చికము, మీనమందుండుట, వృశ్చిక-మీనములు కోణములగుట వలన వృశ్చిక-మీనములందు జన్మరాశి, జన్మనక్షత్రము కావలెను.

సప్తమాధిపతిగా శని వ్యయ స్థితుడై దశమ దృష్టితో మీనమును వీక్షించుట, మీనము భర్త యొక్క జన్మ రాశి అయినది, ఆరూఢ లగ్నము మీనము కాగా, ఉపపద వ్యయము మీనముగా దారా కారకుడగు కుజునికి స్వక్షేత్ర కోణము మీనరాశి యగుట వలన మీనము భర్త యొక్క జన్మ రాశి అయినది.

జీవితంలో సుఖం, సంతోషం, పరిపూర్ణత్వం అనేవి భార్య లేక భర్త ఆధీనం లోనివి. అందుకే జ్యోతిశాస్త్ర రీత్యా స్త్రీ-పురుష జాతకాలలో సప్తమం, భార్య లేక భర్త స్థానం అయితే తదుపరి అష్టమం-అయుష్షు, నవమం – భాగ్యం, కీర్తి, ఐశ్వర్యం, దశమం-కృషి, ఏకాదశం-సంపాదన / లాభం, ద్వాదశం- సుఖం అని, ఈ భావాలను దృశ్య భావాలని ప్రస్తావించారు. ఈ విధంగా స్త్రీ పురుషల జాతకాలలో గ్రహప్రభావం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. మానవ జీవితానికి సాఫల్యము ఇచ్చే జ్యోతిష విజ్ఞానమును దేశ కాల మాన పరిస్థితులను అనుసరించి అన్వయించడంలో భేదాలు గమనించుకొని, తద్వారా శాస్త్రముయందు గానీ, యోగములయందు గానీ, గ్రహ స్థితి ప్రభావమును అవగతం చేసుకొని ఆయా విషయాలకు గల దృక్పధం(తో) సమన్వయం చేసుకోవడం ద్వారా ఫలితాన్ని ఆకళింపు చేసుకొనవచ్చును.

--ఇతిశ--